**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),**

కమిషనర్ కార్యాలయము,
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్,
తుళ్లూరు మండలం,
అమరావతి- 522237.

**ప్రచురణార్థము**
**తేదీ:** 07.05.2026

**అమరావతిలో ఏర్పాటు కానున్న వైద్యకళాశాల & స్కిల్స్ యూనివర్సిటీ(డీమ్డ్ యూనివర్సిటీ)..పూర్తైన అగ్రిమెంట్**

ప్రజారాజధాని అమరావతిలో వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీని ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేయనుంది. దీనికై గురువారం APCRDA అధికారులతో సదరు సంస్థ లీజు అగ్రిమెంట్ పూర్తి చేసుకుంది. అమరావతిలో విద్య, వైద్యం, పరిశోధన రంగాల్లో దీంతో మరో కీలక ముందడుగు పడినట్లయ్యింది. ఈ విద్యా సంస్థలో భవిష్యత్ రంగాల్లో నైపుణ్య ఆధారిత ఉన్నత విద్య, సంబంధిత రంగాలలో విస్తృతంగా పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతిలో విద్య, వైద్యం, సాంకేతికత, పరిశోధన రంగాలకు మరింత బలం చేకూరనుంది.

ఈ ప్రాజెక్టు స్థాపనకై అమరావతిలోని మంగళగిరి మండలం నిడమర్రు రెవిన్యూ గ్రామంలో 23 ఎకరాల భూమిని APCRDA..లీజ్ ప్రాతిపదికన కేటాయించింది. ఈ మేరకు లీజు అగ్రిమెంటుపై జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ చిరాన్ రాయ్, ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున కార్యదర్శి అద్విక్ బొల్లినేని సంతకం చేశారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డిఏ.**

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Commissioner's Office, 5th Floor,
Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 522237.

**Press Release**
**Date:** 07.05.2026

**Aditya Educational Society to Establish Medical College and Skill University in Amaravati**

Amaravati continues to attract major investments in education, healthcare and knowledge infrastructure, with the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) executing a lease agreement with Aditya Educational Society for the establishment of a Medical College and Skill University in the capital city.

The proposed campus is aimed at developing advanced skill-based higher education and research infrastructure in emerging sectors such as Artificial Intelligence (AI), Machine Learning (ML), Green Hydrogen, Drone Technologies and other innovation-driven domains. The institution is expected to strengthen Amaravati's growing ecosystem in education, healthcare, technology and research sectors.

Under the agreement, APCRDA has allotted 23 acres of land in Nidamarru Revenue Village of Mangalagiri Mandal, Guntur District, on a 60-year lease basis for development of the educational and research campus. The agreement was signed by Sri Jubin Cheeran Roy, Joint Director (Estates), APCRDA, on behalf of the Authority. Aditya Educational Society was represented by its Secretary, Sri Adwik Bollineni, who signed the agreement on behalf of the institution.

APCRDA stated that the establishment of premier educational and research institutions in Amaravati reflects the capital city's emergence as a major destination for knowledge-driven development and future-focused infrastructure.

**Commissioner's Office,**
**APCRDA.**